ఆది ఆంధ్ర/దళిత, న్యాయ/ఆత్మగౌరవ ఉద్యమాలు

- చతుర్వర్ణ గురించి మొట్టమొదటిసారిగా ఋగ్వేదంలో 10వ మండలంలోని పురుషసూక్తలో పేర్కొనబడింది.
- బ్రాహ్మణులు బ్రహ్మ నోటి నుంచి, క్షత్రియులు బ్రహ్మ భుజాల నుంచి, వైశ్యులు బ్రహ్మ తొడల నుంచి, శూద్రులు బ్రహ్మ పాదాల నుంచి పుట్టారని ఈ పురుషసూక్తంలో పేర్కొనబడింది.
- పంచమ కులమనేది కూడా ఈ కులంలోనే ప్రవేశపెట్టబడింది. దీంతో కులవృత్తులు ప్రారంభమయ్యాయి.
- శూద్రులు, పంచమ కులాల వారు సమాజంలో అట్టడుగున అణచివేయబడ్డారు.
- వీరికి మోక్షముండదని ఆర్యులు పేర్కొనేవారు.
- వీరు జీవితాంతం పై మూడు వర్ణాల వారికి సేవ చేసుకుంటూ ఉండాలని పేర్కొన్నారు.
- వీరినే ప్రస్తుతం దళితులు అని పిలుస్తారు.
- ఈ దళితులు తమ ఆత్మగౌరవం కోసం అగ్రకులాలకు వ్యతిరేకంగా ఉద్యమించారు.
- ఆదిద్రావిడ సభ 1890లో ఏర్పడింది. అప్పుడు దానిని పరయ మహాసభ అనేవారు.
- 1911లో భాగ్యరెడ్డిలో వర్మ హైదరాబాద్‌లో ఆది హిందూ సామాజిక సేవా సమాఖ్యను ఏర్పాటు చేశాడు.
- ఇది 1922లో ఆది హిందూ జాతియోన్నతి సభగా ఉనికిలోకి వచ్చింది.
- 1917 నవంబర్ 4 నుంచి 6వ తేదీ వరకు బెజవాడలోని మైలవరం రాజయ్య నాటక మందిరంలో మొట్టమొదటి ప్రాదేశిక పంచమ సదస్సును గూడురు రామచంద్రరావు నిర్వహించాడు.
- దీనికి భాగ్యరెడ్డివర్మ అధ్యక్షత వహించాడు. భారతదేశంలోకి మూలవాసుల్ని అంటరానివాళ్ళగా మార్చారని, ఇక నుంచి వీరిని ఆది ఆంధ్రులుగా పిలవాలని/పరిగణించాలని పేర్కొన్నాడు.
- ఆది ఆంధ్రవారి హక్కులను డిమాండు చేస్తూ మొత్తం 18 తీర్మానాలు ఈ సమావేశంలో ఆమోదించబడ్డాయి.
- బెజవాడలో ఈ సమావేశం జరుగుతున్నప్పుడు ఆది ఆంధ్రులు కనకదుర్గ దేవాలయంలోకి చొచ్చుకువస్తారని భావించి దేవాలయ తలుపులను మూసివేశారు.
- ఆది ఆంధ్ర దళిత ఉద్యమంలో రెండు దశలున్నాయి.
  1. 1917 – 32 సంఘటితమయ్యే ప్రయత్నం
  2. 1932 – 80 హక్కుల చైతన్యం, అంటరానితనం.
- తర్వాత 1919లో ఆది ఆంధ్ర సదస్సు కృష్ణజిల్లాలోని మచిలీపట్నంలో జరిగింది.
- భాగ్యరెడ్డి వర్మ నిర్వహించాడు.
- చిలుకూరి వెంకటస్వామి ఈ సదస్సుకు ఆహ్వాన అధ్యక్షుడయ్యాడు.
- దీని తర్వాత ఆది ఆంధ్ర సదస్సులో 1920లో గుడివాడలో భాగ్యరెడ్డివర్మ అధ్యక్షత జరిగింది.
- 1922 ఏలూరులో భాగ్యరెడ్డి, నరాలశెట్టి దేవేంద్రుడు నిర్వహించారు.
- 1925 అనంతపూర్‌లో భాగ్యరెడ్డి వర్మ నిర్వహించాడు.
- 1926లో నెల్లూరులో వెంకటగిరి నరాలశెట్టి దేవేంద్రుడు ఆరవ ఆదిఆంధ్ర అధ్యక్షత వహించాడు.
- 1929 బెజవాడ సదస్సుల ప్రత్తిపాటి ఆదినారాయణ అధ్యక్షత వహించాడు.
- 1935 కాకినాడలో పదవ ఆది ఆంధ్ర సదస్సుకు కుసుమ వెంకట్రామయ్య, కుసుమ ధర్మన్న అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో దళిత విద్య, ఉపాధి రాజకీయ ప్రాతినిధ్యం మొదలైనవి డిమాండ్ చేయబడ్డాయి.
- మొట్టమొదటి జిల్లాస్థాయి ఆది ఆంధ్ర సదస్సు 1921లో అమలాపురంలో వుండ్రు తాతయ్యగారి నేతృత్వంలో జరిగింది.
- 1922లో ఆంధ్ర పరపతి సంఘాన్ని వుండ్రు తాతయ్య లేబర్ కమిషనర్ అయిన తళారి గోపాలవారు సహాయంతో ఏర్పాటు చేశాడు.
- 1926లో జిల్లాస్థాయి చేయ్యూరు సదస్సులో నూతన కార్యవర్గం ఏర్పడింది. తర్వాత ఇది జిల్లా ఆది ఆంధ్ర సంఘంగా రిజిస్టర్ చేయబడింది.
- గాంధీజీ వెనుకబడ్డ వారిని మొట్టమొదటి సారిగా హరిజనులు అని పేర్కొన్నాడు. వారి ఉద్ధరణ కోసం ''హరిజన'' అనే పత్రిక ప్రచురించాడు.
- కాంగ్రెస్ హరిజన సేవక సంఘం ఆంధ్ర శాఖలు 1932లో విజయవాడ, హైదరాబాదులలో నెలకొల్పబడ్డాయి.
- 1932 – 33లో గాంధీజీ ఆంధ్రలో పర్యటించినప్పుడు హరిజన భిక్ష అనే పేరుతో ప్రజల నుంచి విరాళాలు సేకరించాడు.
- 1932లో నవంబర్ 1 మద్రాస్ ముఖ్యమంత్రి జి.సుబ్బరాయన్ దళితులకు ఆలయ ప్రవేశం కల్పిస్తూ తీర్మానాన్ని ప్రవేశపెట్టాడు.
- 1933లో కృష్ణజిల్లాలోని గుడివాడ తాలుకా సిద్ధాంతం గ్రామంలో రెండు దేవాలయాల్లో హరిజనులు ప్రవేశానికి గాంధీజీ స్వయంగా తానే నాయకత్వం వహించాడు.
- 1935లో అంబేద్కర్ బౌద్ధమతాన్ని స్వీకరించాడు.
- కాశీనాధుని నాగేశ్వరరావు దళితులకు ఆలయ ప్రవేశంను తిరస్కరించాడు.
- 1928లో దళిత పిల్లల కోసం మొట్టమొదటి వసతిగృహాన్ని నిర్మించాడు.

దళితుల ఉద్ధరణ కోసం స్థాపించబడిన పత్రికలు:

- ఆది ఆంధ్ర – దిడ్ల పుల్లయ్య
- నవ జీవన – వుంద్రు సుబ్బారావు
- జీవన జ్యోతి – మళ్ళీ వెంకటరత్నం

న్యాయ/ఆత్మగౌరవ ఉద్యమాలు

- ఇతని పత్రికలు – కుడి అరసు (ప్రజల ప్రభుత్వం)
- దీన్ని 1924లో వారపత్రికగా ప్రారంభించాడు.

ద్రావిడ జాతీయవాదం

- బ్రాహ్మణులు ఆర్యుల సంతతి కాబట్టి, బ్రాహ్మణులే వారి ప్రయోజనాల కోసం భారతదేశంలోని ప్రజలను కులాలుగా విభజించి దోపిడీ చేస్తున్నారని, అసమానతలు సృష్టిస్తున్నారని ఈ అసమానతలు తొలగిపోవాలంటే బ్రాహ్మణవాదాన్ని ఓడించడం మాత్రమే పరిష్కారమని 'ద్రవిడ జాతీయవాద ఉద్యమం' ప్రచారం చేసింది.
- ద్రవిడ జాతీయవాద ఉద్యమ మూలాలు 20 శతాబ్ది తొలినాళ్ళలో ఆవిర్భవించిన 'ఆత్మ గౌరవ పోరాటం' ఉద్యమంలోనే ఉన్నాయి. బ్రాహ్మణుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా 'జస్టిస్ పార్టీ' ఈ ఉద్యమాన్ని నడిపింది. ఈ ఉద్యమం మూడు దశల్లో విస్తరించింది. అవి:
  1. బ్రాహ్మణ వ్యతిరేకత
  2. ఆర్య వ్యతిరేకత – ద్రవిడ జాతీయత
  3. తమిళ జాతీయత

బ్రాహ్మణ వ్యతిరేకత:

- 1916 కాలంలో నానాటికి పెరిగిపోతున్న బ్రాహ్మణ ఆధిపత్యానికి వ్యతిరేకంగా, ప్రజలను చైతన్యవంతం చేసేందుకు త్యాగరాజన్, టి.ఎం.నాయర్ అనే ఇద్దరు తమిళనేతలు 'ది సౌత్ ఇండియన్ లిబరల్ ఫెడరేషన్' పేరుతో మద్రాసులో ఒక సంస్థను ఏర్పాటు చేశారు.
- అయితే దీనికి విశేష ఆదరణ లభించడంతో ఆ సంస్థను రాజకీయ ఉద్యమంగా రూపొందించేందుకు 'జస్టిస్ పార్టీగా' మార్చివేసి దక్షిణ భారతదేశపు బ్రాహ్మణేతరుల్లో విద్యా, ఆర్థిక, రాజకీయ సామాజిక అంతస్థును పెంచేందుకు ఈ ఉద్యమం పనిచేస్తుందని ప్రకటించారు.
- 97 శాతం జనాభా ఉన్న బ్రాహ్మణేతరులు సగం సీట్లు పొందడం కూడా కష్టమయ్యేది. అదే విధంగా కళాశాలల్లో 71 శాతం బ్రిటీష్ వాళ్ళ కొలువులో ఉన్న వారి పిల్లలు, బ్రాహ్మణులే ఉండేవారు.
- ఈ నేపథ్యంలో బ్రాహ్మణేతరుల్లో సంపన్నులైన కొందరు యువకులు 'జస్టీస్ పార్టీ' స్థాపనకు కృషి చేశారు.
- జస్టీస్ పార్టీ పెరియార్ ఇ.వి. రామస్వామి నాయకర్ (ఇవిఆర్) నాయకత్వంలో ఉద్యమరూపం సంతరించుకుంది. 1929లో బ్రాహ్మణులకు వ్యతిరేకంగా పెరియార్ ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించారు.
- 1938లో ఈ మేరకు పెరియర్ జస్టీస్ పార్టీలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెడుతూ ద్రవిడ జాతి ఆర్యజాతి నుంచి ఆజాతి ఆధిపత్యంలో ఉన్న భారతదేశం నుంచి విడిపోవాలని పేర్కొన్నాడు.
- ఈ తీర్మానాన్ని పార్టీ ఆమోదించడంతో 'ద్రవిడ ఉద్యమానికి' బీజాలు పడ్డాయి. ఈ కాలంలోనే బ్రిటీష్ వారి ముందుకు ఇలాంటి అనేక ప్రతిపాదనలు వచ్చాయి.
- 1938లో సేలం సభలో మాట్లాడుతూ బ్రాహ్మణ ఆధిపత్యమే దోపిడికి కారణమని, ఉత్తరాది నుంచి వచ్చిన బ్రాహ్మణులు ఆర్యుల సంతతి వాళ్ళని, ఈ దోపిడి అంతం కావాలంటే భారతదేశం నుంచి విడిపోవడమే పరిష్కారమని పేర్కొన్నారు.
- ముఖ్యంగా మద్రాసులో ఉన్న తెలుగువారితో సహా ఇతర భాషల ప్రజలు ద్రవిడ ఉద్యమంతో కలవరపడ్డారు. హిందీ వ్యతిరేక ఉద్యమ నేపథ్యంలో 1938లో ఇవిఆర్‌ను ప్రభుత్వం అరెస్టు చేసింది.
- ఉత్తరాది నుంచి వచ్చిన వ్యాపారులు దక్షిణాది రాష్ట్రాల్లో కొంత కాలం ఉండి, ఇక్కడి ప్రజలను దోపిడీ చేసి, ఇక్కడ సంపాదించిన సొమ్ముతో తిరిగి వాళ్ళ స్వరాష్ట్రాలకు వెళ్ళి అక్కడ పెట్టుబడులు పెడుతున్నారన్నది జస్టీస్ పార్టీ వాదన.
- 1940 తరువాత రామస్వామి నాయకర్ దేశవ్యాప్తంగా ఉన్న తమిళులను, ముస్లింలను కలిసి తమిళదేశం భావనను ప్రచారంలోకి తెచ్చాడు.
- 1940 మే నెలలో ఎరోడ్‌లో ఒక సభలో మాట్లాడుతూ ''జిన్నా కోరుతున్నట్లు ప్రత్యేక ముస్లిం దేశం ఇవ్వడం మంచిది. ఇది ఒక రకంగా హిందూ ముస్లిం సమస్యకు పరిష్కారం చూపినట్లు అవుతుంది. భారతదేశాన్ని రెండుగా విడదీసి హిందూ, ముస్లింలకు వేరు వేరు దేశాలు చేసినట్టే ద్రవిడులకు కూడా ప్రత్యేక ద్రవిడ దేశం కావాలని గత 20 ఏళ్ళుగా అడుగుతున్నారు'' అని రామస్వామి నాయకర్ తన డిమాండ్‌ను స్పష్టం చేశారు.
- 1940 జూన్‌లో జరిగిన కాంచీపురం సదస్సులో ఇ.వి.ఆర్ ద్రవిడ నాడుగా కొత్త దేశానికి నామకరణం చేసి ఒక మ్యాప్‌ను కూడా విడుదల చేశారు.
- 1941లో ముస్లింలీగ్ సదస్సులో పాల్గొనడానికి మద్రాసుకు వచ్చిన జిన్నా 'బ్రాహ్మణేతరుల ఉద్యమానికి తన పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు.
- ఈ నేపథ్యంలో 1944లో జస్టీస్‌పార్టీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించి, ఆ స్థానంలో ద్రవిడ గజం (డి.కె)ను ఏర్పాటు చేశారు.
- 1957లో రాష్ట్రాల పునర్విభజన సందర్భంగా తమిళభాషా రాష్ట్రంగా తమిళనాడు ఏర్పడింది. ద్రవిడ కగజం రెండు పార్టీలుగా విడిపోయి ద్రవిడ మున్నేట్ర కజగం (డిఎంకె) ఆల్ ఇండియా ద్రవిడ మున్నేట్ర కజగం (ఎఐడిఎంకె) ఏర్పడ్డాయి.
- ద్రవిడ జాతీయవాద ఉద్యమం దక్షిణాదికొక విశిష్టతను ప్రత్యేక

గుర్తింపును త్రిభాషాసూత్రాన్ని సాధించిపెట్టినా భారతదేశ ప్రాంతీయ ఉద్యమాల చరిత్రలో మాత్రం 'ద్రవిడదేశం' ఒక చెదిరిన స్వప్నంగా మిగిలిపోయింది.

అంబేద్కర్

- ఇతను అత్యధికంగా అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేశాడు
- ''ద ఈవిల్స్ ఆఫ్ క్యాస్ట్'' అనే పుస్తకంలో అంటరానితనాన్ని ఖండించాడు.
- ''బహిష్కృత్ హితకారిణి'' అనే వార్తాపత్రికను ప్రచురించాడు.
- అఖిల భారత బడుగు వర్గాల ఫెడరేషన్‌ను స్థాపించాడు.

జ్యోతిబాపూలే:

- మహారాష్ట్రాలో వెనుకబడ్డ వర్గాల వారి కోసం అత్యధికంగా పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిబాపూలే.
- ఇతని బిరుదు ''మహాత్మా''.
- తన భార్య సావిత్రిబాయ్‌తో కలిపి పూనెలో వెనుకబడ్డ వర్గాల కోసం ఒక పాఠశాలను స్థాపించాడు.
- ''గులాంగిరి'' అనే నవలను ప్రచురించాడు.
- దివ్యజ్ఞాన సమాజం కల్నల్ ఓల్కాట్ పరయాలకు అడయార వద్ద పాఠశాలలు స్థాపించుట తర్వాత అనేక పాఠశాలలు స్థాపించ బడ్డాయి.
- 1898లో అమెరికా దేవస్థురాలు యస్.ఇ.పామర్ పంచమ పాఠశాలలకు ముఖ్య కార్మదర్శి అయింది.

దళిత ఉద్యమాల ఫలితం:

- భారత 1955లో (నవంబర్ 19న అమలులోకి వచ్చింది.) అంటరానితనం నిషేదించబడింది.